క్లుప్తంగా

802 మందికి ఈబీసీ నేస్తం

సింగరాయకొండ: మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈబీసీ నేస్తం పథకం కింద 802 మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా శనివారం తెలిపారు. ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

1144 మందికి ఈబీసీ నేస్తం

జరుగుమల్లి (సింగరాయకొండ): ఈబీసీ నేస్తం పథకం కింద 1144 మంది లబ్ధిదారులు ఎంపికయినట్లు ఎంపీడీఓ పి. రామకృష్ణ తెలిపారు. మంజూరు అయిన మొత్తాన్ని ఈనెల 12న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నట్లు వివరించారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ శోభిక

హనుమంతునిపాడు: మండల పరిధిలోని హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని, మహమ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీ చేశఆరు. జిల్లా స్క్వాడ్ అధికారులు రాష్ట్ర పరిశీలకుడు ఎం ప్రసన్నకుమార్, జిల్లా స్క్వాడ్ అధికారి సోమా సుబ్బారావులు రెండు కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని జగనన్న విద్యా కానుక స్టాక్ రూమ్‌ను పరిశీలించారు.

కనిగిరి రూరల్: పదో తరగతి పరీక్షా కేంద్రాలను స్టేట్ అబ్జర్వర్, ఆర్‌జేడీ ఎంఆర్ ప్రసన్నకుమార్ శనివారం తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, జెడ్పీ బాలికోన్నత పాఠశాలల ఇంగ్లిష్ పరీక్షను స్క్వాడ్ బృందం పరిశీలించారు. అనంతరం జగనన్న విద్యా కానుక కిట్లు భద్రపరిచేందుకు పాఠశాలల్లోని తరగతి గదులను అబ్జర్వర్ పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన జేవీకే కిట్లను ప్రభుత్వం ఈ నెలలోనే ముందుగానే సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఆర్జేడీ ప్రసన్నకుమార్, కనిగిరి ఎంఈఓ జే ప్రసాద్‌రావు ఉన్నారు.

పరీక్షా కేంద్రాలు తనిఖీ

కందుకూరు రూరల్: పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాల, శివసాయి పబ్లిక్ స్కూల్, చైతన్య హైస్కూల్, విజ్ఞాన్ విహార్, టీఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఉన్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను కందుకూరు సబ్ కలెక్టరు శోభిక శనివారం తనిఖీ చేశారు. ఇంగ్లిష్ పరీక్ష జరుగుతున్న అన్ని గదులను ఆమె పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా, మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు.

క్షతగాత్రుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



రాజశేఖరరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

వెలిగండ్ల: మండలంలోని రామగోపాలపురంకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు దండగ రంగారెడ్డి కుమారుడు రాజశేఖరరెడ్డి బైక్ యాక్సిడెంట్‌లో గాయపడ్డాడు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రాజశేఖరరెడ్డిని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ శనివారం పరామర్శించారు. అన్ని విధాలా ఆదుకుంటానని సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకుడు బొబ్బా వెంకటరెడ్డి, కె. వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పెరిగిన క్లినికల్ పరీక్షల సంఖ్య

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో క్లినికల్ పరీక్షల సంఖ్య పెంచారని ప్రభుత్వ వైద్యాధికారి ఎం. చైతన్య కృష్ణ తెలిపారు. గతంలో ఆసుపత్రిలో హెచ్‌బీ, గర్భనిర్ధారణ, టీబీ, షుగర్, మలేరియా, రెండు రకాల యూరిన్ టెస్టులు, హెపటైటిస్–బి, వీడీఆర్ఎల్, హెచ్‌ఐవీ పరీక్షలు అందుబాటులో ఉండేవన్నారు. ప్రస్తుతం ఈ టెస్టులతో పాటు షుగర్ మాన్యువల్ టెస్టు, యూరియా, క్రియాటిన్ టెస్టు, బైలిరుబిన్, డైరెక్ట్ బైలిరుబిన్, ఇన్‌డైరెక్ట్ బైలిరుబిన్ టెస్టు, టైఫాయిడ్ వంటివి అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.

వ్యక్తిని కాపాడిన మెరైన్ పోలీసులు

సింగరాయకొండ: పాకల బీచ్‌లో ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని మెరైన్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన శనివారం జరిగింది. మూలగుంటపాడు గ్రామంలో జెరాక్స్ సెంటర్ నిర్వహిస్తున్న గువ్వల వేణుగోపాల్ కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకుంటున్నానని తీసిన సెల్ఫీ వీడియో సోషల్ మీడియాల హల్‌చల్ చేసింది. దీంతో మెరైన్ సీఐ ఆర్.ఎస్. కిషోర్‌కుమార్ తన సిబ్బంది వెళ్లి అతన్ని బీచ్‌లో అలర్ట్ చేశారు. దీంతో పాకల బీచ్‌లో జెట్టి సమీపంలో ఆత్మహత్యకు పాల్పడబోయిన వేణుగోపాల్‌ను అదుపులోకి తీసుకుని అతని బంధువులకు అప్పగించారు. మెరైన్ ఏఎస్సై మస్తాన్ షరీఫ్, కానిస్టేబుల్ గోపయ్య, హోంగార్డు శ్రీను పాల్గొన్నారు.

జనం మది నిండా జగన్



పామూరులో కన్వీనర్లు, గృహ సారథులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా



వెలిగండ్ల: సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



సీఎస్‌పురం: ఇంటికి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను అంటిస్తున్న ఎమ్మెల్యే బుర్రా



కనిగిరి 7వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందజేసిన సంక్షేమ పథకాలతో జనం మది నిండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆరె మరాఠీ వీధిలో శనివారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ పథకాలు పేదలకు అందే విధానం, వలంటరీ వ్యవస్థ, వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి అండగా నిలుస్తారనే అంశాలపై ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ వెళ్లి అడిగారు. టీడీపీ ప్రభుత్వం కంటే జగనన్న పాలనలోనే మాకు పథకాలు సక్రమంగా అందుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉంటామని ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా వారికి బుక్‌లెట్లు అందజేశారు. తొలుత కార్యక్రమ విజయవంతంపై ఎమ్మెల్యే సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ షేక్.రషీద్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, మంచికంటి మధు, జగదాబి సునీల్, గుర్రం వెంకటేశ్వర్లు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, చెనికల శ్రీను, చల్లా శివయ్య, శివాజీ, షేక్.నాయబ్‌రసూల్, నీరుకట్టు రసూల్ ఎంఏటీ నాయబ, బారాషరీఫ్, బాలబ్రహ్మాచారి, పబ్బతి సూరి, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, రేగులగడ్డ నాగరాజు, చప్పిడి అజయ్, సుభాషిణి, పద్మ, దేవనబోయిన సుబ్బయ్య పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని మొగళ్లూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ శనివారం ప్రారంభించారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ఐదు ప్రశ్నలను లబ్ధిదారులకు చదివి వినిపించారు. వారి అభిప్రాయాలను నమోదు చేశారు. సీఎం జగన్ పాలనపై సంతోషం వ్యక్తం చేయడంతో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సహకరిస్తున్నారా? ఇంకా ఏవైనా మార్పులు కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ టి దేవసహాయం, నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు టి.సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు పి.స్వప్న, డి.జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె నారాయణ, యెలికె రమణయ్య, కె. వెంకట్రామయ్య, టి.నాని, మేడం ఆదిరెడ్డి, మోపూరి కోటేశ్వరరావు, ఆవుల నారాయణరెడ్డి, గూడూరి అనీల్, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

సీఎస్‌పురం(పీసీపల్లి): ప్రజల ఇంటి దగ్గరకే పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను చూసి జనం జగనన్నే మా భవిష్యత్ అంటున్నారని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగారి కొత్తపల్లి ఎస్సీకాలనీలో జగనన్నే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిన బుర్రా లబ్ధిదారులను ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరాతీశారు. అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా మాకు ప్రభుత్వ పథకాలు రాలేదని చెప్పిన వారు కనిపించడం లేదన్నారు. పైసా ఖర్చు లేకుండా తమకు పథకాలు అందుతున్నాయని చెబుతున్నారన్నారు. పథకాల పంపిణీలో ఎటువంటి రాజకీయ జోక్యం, అవినీతికి అస్కారం లేదని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎంతగా విసిగిపోయారో తెలియజేస్తూ గత చంద్రబాబు పాలన, ప్రస్తుత వైఎస్ జగన్ పాలనకు వ్యత్యాసాలను ప్రజలకు వివరిస్తూ ఉన్న కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కరపత్రంలోని ఐదు ప్రశ్నలకు ప్రజల నుంచి సమాధానాలు తీసుకున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

కల్వర్టుకు శంఖుస్థాపన

ఆర్‌కేపల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే బుర్రా శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి మౌలిక సదుపాయాల కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు అటేలయ్య, సర్పంచ్ బుజ్జి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, శ్రీను, నాగేశ్వరరావు, మోరం మాలకొండయ్య, స్వతంత్రరాజు, చల్లా రాఘవులు, పందిళ్ల యలయ్య, మాసంత రాజు, శేఖర్‌రెడ్డి, గృహ సారథులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పట్టణంలోని పలు వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జోరుగా సాగుతుంది. పట్టణంలోని 20,13 వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో జేసీఎస్ సచివాలయ టౌన్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పసుపులేటి దీప, సయ్యద్ రిజ్వాన ఖాలక్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమం–అభివృద్ధి ప్రతి ఇంటిలో వివరించేందుకే జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం అని అన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్నదే కార్యక్రమ లక్ష్యంగా తెలిపారు. జగనన్న పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు కృష్ణ, తొగురు పిచ్చయ్య, కంటు గురవయ్య, సంగరాజు సాయి మనోజ్, ఎస్‌డీ నూర్, నాగరాజు, సయ్యద్ నాయబా, కొండయ్య, మోహన్, అరుణోదర్, ఖాదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు. ట్టణంలోని 7వ వార్డు కొత్తూరులో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, కౌన్సిలర్ తమ్మినేని సుజాత, శ్రీహరిరెడ్డి, దశరధరామిరెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, తమ్మినేని మణి, కేవీరెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. 12వ వార్డులో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి చింతంగుంట సాల్మన్, కన్వీనర్ సీహెచ్ కిషోర్, గృహ సారథులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్



జయవరంలో బ్రోచర్ చదివి వినిపిస్తున్న వరికూటి ఆశోక్‌బాబు, చింతపల్లి హరిబాబు



చెన్నిపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



సింగరాయకొండలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ రవికుమార్ రెడ్డి

సింగరాయకొండ: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం విజయవంతంగా జరిగింది. బింగినపల్లి గ్రామ పంచాయతీలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గోడపత్రికను ఆవిష్కరించారు. టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు గల వ్యత్యాసాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. గోడ మీద జగన్ గోడపత్రికను స్వయంగా అంటించారు. శానంపూడి, ఊళ్లపాలెం గ్రామాల్లో మండల సచివాలయ జేసీఎస్ తన్నీరు సుబాబరావు, సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం

పొన్నలూరు: రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. చెన్నిపాడు సచివాలయ పరిధిలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, సర్పంచ్ గుత్తి శారమ్మ, ఉప సర్పంచ్ వెన్నపూస సుధాకర్‌రెడ్డి, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

జయవరంలో 'మా నమ్మకం నువ్వే జగన్'

టంగుటూరు: జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం ప్రజల నుంచి వచ్చిన పదమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు అన్నారు. మండలంలోని జయవరంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. వరికూటి ఆశోక్‌బాబు.. నాటి టీడీపీ పాలనకు, నేటి జగనన్న పాలనకు మధ్య తేడా వివరించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కాగానే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటికే 98 శాతం నెరవేర్చారన్నారు. పేద ప్రజలి జీవితాల్లో వెలుగులు నిలవాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని వరికూటి అన్నారు. పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, వైఎస్సార్ సీపీ జిల్ల సోషల్ మీడి యా కో కన్వీనర్ మేదరమిట్ల భరత్‌రెడ్డి, సర్పంచ్ మల్లవరపు పేరమ్మ, మండల రైతు కమిటీ చైర్మన్ మల్లవరపు జయరామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ కంజుల అంజిరెడ్డి, మల్లవరపు హనుమంత్ రెడ్డి, గృహసారథి అయినంపూడి శ్రీను, వాకా బాలకృష్ణారెడ్డి, అయినంపూడి కోటేశ్వరరావు, చుండి భాస్కర్, కల్లగుంట రంగారావు, పెద్దకత్తుల వెంకట్రావు, చుండి వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా జగనన్నే మా భవిష్యత్



కందుకూరులో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న కన్వీనర్లు, గృహసారథులు



పూరేటిపల్లిలో పాల్గొన్న వైస్ ఎంపీపీ వరలక్ష్మమ్మ

- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తున్న గృహ సారథులు

కందుకూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులు తెలియజేసేందుకు, ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన జగనన్నే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం పట్టణంలో జోరుగా సాగుతోంది. శనివారం పట్టణంలోని 5, 13, 15, 20, 26, 30 వార్డుల్లో కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. అదే సందర్భంలో ప్రభుత్వం తమకు సంక్షేమ పథకాల ద్వారా కల్పిస్తున్న ఆర్థిక భరోసా పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని గృహ సారథులు సూచించారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను నమ్మకుండా ప్రభుత్వం చేస్తున్న మంచిని గమనించాలని, ప్రతి పేదవాడిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కో కన్వీనర్ ముప్పవరపు కిశోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జనార్దనస్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, రాష్ట్ర కృష్ణబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పాశం కొండయ్యకుమారి, నాయకులు గణేశం గంగిరెడ్డి, దాసరి మాల్యాద్రి, బలిజేపల్లి మాల్యాద్రి, బక్కమంతుల అశోక్, చనమాల కోటేశ్వరరావు, దేవరకొండ ఆదిలక్ష్మి, చీమకుర్తి కృష్ణారెడ్డి, గృహసారథులు ఎం శివాజీ సుభాషిణి, కె.బాలకయ్య, నాదెళ్ల బ్రహ్మయ్య, పి.సుధారాణి, కిరణ్, మైక్ ప్రసాద్, అమర కిశోర్, గేరా మనోహర్, పంది కోటేశ్వరరావు, రహీమ్, గాండ్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

గుడ్లూరు: అర్హుల ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైస్ ఎంపీపీ గనిపినేని వరలక్ష్మమ్మ అన్నారు. జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం జగనన్నే కార్యక్రమం శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. పూరేటిపల్లిలో వైస్ ఎంపీపీ వరలక్ష్మమ్మ గ్రామంలోని మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఎంపీపీ పులిరమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, మండల కన్వీనర్ క్రిష్ణయాదవ్, మీడియా అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, జేసీఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, ఏఎంసీ డైరక్టరు చిట్టెల లక్ష్మి, మాజీ చైర్మన్ సూర్యానారాయణ పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి తిరునాళ్ల



పూజలందుకుంటున్న అభయాంజనేయ స్వామి మూలవిరాట్



టెంకాయలు కొడుతున్న భక్తులు



ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు

నిర్మాపురం (మద్దిపూడి): మండలంలోని వల్లాయపాలెం పంచాయతీ నిర్మాపురం గ్రామ పరిధిలో వేంచేసిన శ్రీ అభయ అంజనేయస్వామి తిరునాళ్ల శనివారం ఘనంగా జరిగింది. ఫాల్గుణ బహుళ పౌర్ణమి రోజైన శనివారం నాడు ఆలయ అర్చకులు బరూరి సుబ్రహ్మణ్యశర్మ, వడ్డెమాని శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో స్వామిలవారిని పండ్లు, పత్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. దాదాపు 5 వేల మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. స్వాములవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఎస్‌ఐ పి. అంకమ్మరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ముగిసిన కోదండరామ స్వామి తిరునాళ్ల

పామూరు: మండలంలోని వగ్గంపల్లెలో 3 రోజులుగా జరుగుతున్న కోదండరామస్వామి తిరునాళ్ల శనివారం పొంగళ్లతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివార్ల మూలవిగ్రహమూర్తులకు అర్చకులు శివప్రసాద్ విశిష్ట పూజలు చేశారు. వనభోజనాలు, పొంగళ్ల సందర్భంగా భక్తులు చన్నీటి స్నానమాచరించి పొంగలి సామగ్రితో గ్రామం నుంచి మేళతాళాల నడుమ వనానికి వచ్చి పొంగళ్లు పొంగించి స్వామికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారయాత్రను జయప్రదం చేయండి

కందుకూరు: ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టనున్న వామపక్ష ప్రచార యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం నాయకులు బి.సురేష్‌బాబు, ఎస్‌ఏ గౌస్‌లు విజ్ఞప్తి చేశారు. స్థానిక కోటారెడ్డి భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలు అవలంబిస్తూ, బీజేపీయేతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలపై కక్ష సాధింపులకు పాల్పడుతుందన్నారు. ఏపీకి సంబంధించి విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దేశంలోని అనేక ప్రభుత్వరంగ కంపెనీలను, తీర ప్రాంతాన్ని అంబానీ, అదానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేపడుతున్న ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి మాలకొండయ్య, టి.వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్–1 పొగాకుకి మంచి ధర ఇవ్వాలి

కందుకూరు: నాణ్యమైన పొగాకుకి వేలంలో అధిక రేట్లు ఇవ్వాలని పొగాకు బోర్డు మేనేజర్ మారన్న వ్యాపారులకు సూచించారు. కందుకూరు–1, 2 వేలం కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు వేలం జరుగుతున్న తీరును పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. అలాగే వ్యాపారులతో మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ ఉన్న డిమాండ్ దృష్ట్యా పొగాకు రైతులకు వ్యాపారులు మంచి ధరలు ఇవ్వాలని కోరారు. రైతులు బేళ్లలో పొగాకు అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలని, గ్రేడ్‌ల వారీగా వేరు చేసుకుని మార్కెట్‌కు అనుగుణంగా పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకొచ్చుకోవాలని సూచించారు. అనంతరం ఒకటవ వేలం కేంద్రం పరిధిలోని కోవూరు, పందలపాడు, రెండవ వేలం కేంద్రం పరిధిలోని ఉప్పలపాడు, పోలినేనిపాలెం గ్రామాలను సందర్శించి గ్రేడింగ్, క్యూరింగ్ విధానాన్ని పరిశీలించారు. వేలం నిర్వహణాధికారులు చైన్‌రామ్‌మీనా, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంగమ్మతల్లి తిరునాళ్ల

హనుమంతునిపాడు: మండలంలోని నందనవనం పంచాయతీ పరిధి మంగమ్మపల్లిలో వెలసిన మంగమ్మ తల్లి తిరునాళ్ల శనివారం వైభవంగా నిర్వహించారు. పాపిరెడ్డిపల్లి, మంగమ్మపల్లి, కొత్తూరు, నందనవనంలో మంగమ్మ గ్రామాల వారు మంగమ్మ గరటయ్య స్వామికి ఏర్పాటు చేసిన కుంకుమ బండ్లు పూసల బండ్ల గ్రామోత్సవం మేళ తాళాల సందడితో వైభవంగా సాగింది. మంగమ్మ తల్లికి ప్రత్యేక పొంగళ్లు పొంగించి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి నైవేద్యం, బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నిత్యావసరాల అందజేత



కార్మికులకు నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

టంగుటూరు: అరుంధతి నగర్‌కు చెందిన అదాయ పన్ను శాఖ అధికారి కురుగుంట్ల సిల్వన్ రాజు, భార్య స్నేహలత తమ కుమారుడు సువర్ణరాజు పుట్టిన రోజు సందర్భంగా 80 మంది పంచాయతీ కార్మికులకు సరుకులు శనివారం అందజేశారు. వీరు ఆశాలత మెమోరియల్ అనే పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉప సర్పంచి మక్కెన కోటేశ్వరరావు, పత్తిపాటి వెంకట్రావు, ఉన్నం వెంకట సుబ్బయ జడ కోటయ్య, బొడ్డు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

10 వాహనాలు సీజ్

సింగరాయకొండ: వాహనాల తనిఖీల్లో భాగంగా శనివారం జాతీయరహదారిపై సింగరాయకొండ, టంగుటూరు, ఒంగోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 10 వాహనాలను సీజ్ చేసి 70 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈమేరకు ఒంగోలు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఎల్. సురేంద్రప్రసాద్ వివరాలు వెల్లడించారు. కానిస్టేబుల్స్ ఏ. నాగరాజు, ఎస్. రమేష్‌బాబు పాల్గొన్నారు.

బీజేపీ పాలనంతా అవినీతిమయం

కనిగిరి రూరల్: బీజేపీ పాలన అంతా అవినీతిమయంగా మారిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. స్థానిక దర్శిచెంచయ్య భవన్‌లో శనివారం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌డీ మౌలాలి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 9 ఏళ్ల బీజేపీ పాలన కార్పొరేట్ శక్తులకు సంపదను దోచి పెట్టిందని విమర్శించారు. వై రవీంద్రబాబు, సయ్యద్ యాసీన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.